

# మానవుని యొక్క అత్యంత గొప్ప భయాన్ని జయించడం


మైఖేల్ కొలిన్స్

అనువాదం: కె.ప్రదీప్ కుమార్

## మానవుని యొక్క అత్యంత గొప్ప భయాన్ని జయించడం

మానవుని యొక్క గొప్ప భయం ఏమిటని మీరు అడిగిన యెడల, అది మరణ భయం అని మీరు జవాబిస్తారు అని దాదాపు ఖచ్చితంగా చెప్పవచ్చు. మనం మరింత ముందుకు వెళ్ళడానికి ముందు, 'మరణం' అనే పదం గురించి మనం మాట్లాడుదాం. మనలో చాలామందిమి మరణాన్ని ఇక్కడ భూమి మీద జీవితం యొక్క విరమణగా సూచిస్తాము, అయితే అది మరణం యొక్క పూర్తి అర్థం కాదు. మీరు చూడండి, మానవుని యొక్క శరీరం మాత్రమే కాదు, ఈ శరీరంలో ఆత్మ కూడా ఉంది. మరణం గురించి బాగా అర్థం చేసుకోవడానికి, మనం ఇక్కడ భూమి మీద జీవితం యొక్క ప్రారంభానికి తిరిగి వెళ్ళాలి. మనసులో ఉంచుకోవలసిన మొదటి విషయం – ఈ లోకం తనంతట తానుగా పరిణామం చెందలేదు, అయితే అది సంపూర్ణంగా శూన్యం నుండి కాదు అయితే ఆయన వాక్యం నుండి దేవుని చేత సృష్టించబడింది – కేవలం ఆయన వాక్కు ద్వారా సమస్తమూ ఉనికి లోనికి వచ్చింది. ఇది నమ్మశక్యం కానిదిగా ధ్వనించవచ్చు, అయితే అది తృణీకరించలేని నిజం. మనం దేవుని గురించి మాట్లాడుతున్నప్పుడు, ఆయన యెంతో ప్రేమగలవాడు,

జాలిగలవాడు, సహనముగలవాడు, మృదువైనవాడు, శక్తివంతుడు, న్యాయవంతుడు, పరిశుద్ధుడు, నమ్మదగినవాడు, మంచివాడు, సమాధానమును ప్రేమించువాడు, క్షమించువాడు, కోపించుటకు నిదానించువాడు, కరుణగలవాడు, దయగలవాడు, కృపగలవాడు, సంతోషించువాడు మరియు ఆరోగ్యకరమైనది మరియు కోరదగినదైన సమస్తమునై ఉన్నాడని మనం జ్ఞాపకం చేసుకోవాలి.

## దేవుని స్వరూపములో సృష్టించబడడం

వేల సంవత్సరాలకు పూర్వము మానవుడు దేవుని స్వరూపంలో సృష్టించబడ్డాడు, దేవుడు ఈ లోకాన్ని కేవలం ఆరు రోజులలో సృష్టించాడు, మరియు మొదటి మానవులు ఆదాము, హవ్వలు ఆరవ రోజున సృష్టించబడ్డారు, ఆ తరువాత దేవుడు ఏడవ రోజు విశ్రాంతి తీసుకున్నాడు. దేవుడు వారిద్దరినీ తన స్వంత స్వరూపంలో సృష్టించాడు, ఇది మానవుని భౌతిక నిర్మాణాన్ని సూచించడం లేదు, ఎందుకంటే దేవుడు ఆత్మ, అయితే ఇది ఆయన స్వభావాన్ని సూచిస్తుంది. "అప్పుడు దేవుడు చెప్పాడు, "మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము, వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి

*జంతువును ఏలుదురుగాక.” 27 దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుని స్వరూపమందు వాని సృజించెను, స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను.”* **ఆదికాండము 1:26-27**. అంటే మొదటి పురుషుడు మరియు స్త్రీ సృష్టించబడినప్పుడు వారు దేవుని యొక్క స్వభావాన్ని ప్రతిబింబించారని అర్థం - వారు ప్రేమగలవారు, సంతోషంగా ఉన్నవారు, సమాధానముగా ఉన్నవారు, సహనంగా ఉన్నవారు, దయగలవారు, మంచివారు, నమ్మదగినవారు, మృదువైన వారు, ఆశానిగ్రహమువారు, మరియు అన్నిటిలోనూ దేవుడు తన స్వభావంలో ఉన్నవాటన్నిటినీ కలిగియున్నవారు.

## దేహం మరియు ఆత్మతో సృష్టించబడడం

మనం దేహము మరియు ఆత్మ రెండింటితో సృష్టించబడ్డాము. దేవుడు మానవుని యొక్క దేహాన్ని భూమి యొక్క ధూళితో చేసాడు, మరియు ఆయన తన జీవాన్ని అతనిలో ఊదాడు. *“దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.”* **ఆదికాండము 2:7**

అంటే దేవుడు నిత్యమూ జీవిస్తున్న విధముగా మనం కూడా నిత్యమూ జీవించడానికి సృష్టించబడ్డాము అని దీని అర్థం. అయితే ఇది సంభవించకుండా ఒకటి దానిని మార్పు చేసింది మరియు దానిని నిరోధించింది. (ఏమి జరిగిందో తెలుసుకోవడానికి చదవండి).

**అనుమతి మరియు నిషేధం**

దేవుడు ఆదాము మరియు హవ్వలకు మహత్తరమైన స్వేచ్ఛను ఇచ్చాడు, మరియు వారికి ఒకే ఒక నిషేధాన్ని ఇచ్చాడు, వాటితో పాటు ఒక హెచ్చరికనూ ఇచ్చాడు. *"మరియు దేవుడైన యెహోవా – ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును, అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు. నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను."*
**ఆదికాండము 2:16-17**

**మరణం**

'*మరణం*' అనే పదం విన్నప్పుడు, మనం వెంటనే భౌతిక మరణం గురించి ఆలోచించడానికి ఉద్దేశిస్తాము. అయితే మనం దేహం మరియు ఆత్మ రెంటితో ఉన్న భౌతిక

మరియు ఆత్మీయ జీవులం కాబట్టి మరణం మన ఉనికి యొక్క ఈ రెండు అంశాలను ప్రభావితం చేసింది అని జ్ఞాపకం చేసుకొందాం. కాబట్టి ఆదాము మరియు హవ్వ పాపం చేసినప్పుడు, వారు వెంటనే ఆత్మీయముగా మరణించారు, ఎందుకంటే వారిలో దేవుని యొక్క స్వరూపము పూర్తిగా నాశనం చేయబడింది, మరియు వారు ఇక మీదట దేవుని యొక్క అందమైన స్వభావమును ప్రతిబింబించలేదు. అయితే వారు ఆత్మీయ మరణాన్ని అనుభవించడమే కాకుండా, అయితే భౌతిక మరణం యొక్క ప్రక్రియ కూడా అదే సమయంలో ప్రారంభమైంది. అయితే అప్పటికి, మనుష్యులు ఈనాటి మన కంటే చాలా ఎక్కువ కాలం జీవించారు. (అత్యధిక కాలం జీవించిన మనుష్యుడు మెతూషెల. "*మెతూషెల దినములన్నియు తొమ్మిదివందల అరువది తొమ్మిదియేండ్లు. అప్పుడతడు మృతిబొందెను.*" **ఆదికాండము 5:27**

## మానవుని యొక్క పతనం

వారి ఎంపిక యొక్క పర్యవసానం మరణం అని తెలిసినప్పటికీ, ఆదాము హవ్వలు, దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలని ఎంపిక చేసుకున్నారు, మరియు తమలో తాము పాపాన్ని మరియు తమ మీదకు మరణాన్ని

తెచ్చుకున్నారు. అప్పటి నుండి, మానవునికి దేవునికి సంతోషపెట్టు విధానంలో జీవించాలనే అభిలాష ఉన్నప్పటికీ, అతడు చేసినది ఏదీ ఆ విధంగా జీవించడానికి వారికి సహాయం చేయలేదు. లోకవ్యాప్తంగా ఉన్న మనుష్యుల జీవితాలలో పాపం ఏలడం ప్రారంభమైంది (మరియు ఇంకా కొనసాగుతోంది). మానవుడు ఇంకా పాపానికి బానిసగా ఉండటమే కాకుండా, అయితే పాపము యొక్క శిక్షతో జీవించడం (అది మరణం) అతని తల మీదవ్రేలాడుచున్నది కూడా.

ఈ మరణం కేవలం తాత్కాలికమైనది కాదు, అయితే ఇది శాశ్వతమైనది, అంటే పరలోకంలోనే దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన సాతాను మరియు వాని దూతల కోసం సృష్టించబడిన నరకం అనే ప్రదేశంలో మానవుడు శాశ్వతంగా దేవుని నుండి వేరు చేయబడతాడు అని అర్థం. అయితే సాతాను, మానవుడుని పూర్తిగా నాశనం చేయాలని కోరుతూ ఉన్నాడు, దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసేలా మనలను తప్పుదారి పట్టించడానికి వాడు చేయగలిగినదంతా చేసాడు. తద్వారా వాడు వెళ్ళడానికి నిర్ణయించబడిన చోటికి మనం కూడా చేరుతాము– అదే నరకం. ఆ విధంగా పాపం మరియు

మరణం మానవాళికి సంక్రమించింది.

*“ఆదాము పాపం చేసినప్పుడు, పాపం లోకంలోనికి ప్రవేశించింది. ఆదాముయొక్క పాపం మరణాన్ని తెచ్చింది, కాబట్టి మరణం అందరికీ వ్యాపించింది, ఎందుకంటే అందరూ పాపం చేసారు.”* **రోమీయులకు 5:12**

## దేవుని యొక్క రక్షణ ప్రణాళిక

ఇది చిత్రించడానికి చాలా కఠోర చిత్రంగా అనిపిస్తుందని నాకు తెలుసు, అయితే ముందుకు శుభవార్త ఉంది. దేవునికి వ్యతిరేకంగా మానవుని యొక్క తిరుగుబాటు ఉన్నప్పటికీ, ఆయన చాలా జ్ఞానవంతుడు మరియు ప్రేమగలవాడు, పాపం యొక్క కబంధ హస్తముల నుండి, మరియు శాశ్వతమైన మరణం యొక్క భయంకరమైన గమ్యం నుండి మనలను రక్షించడానికి ఆయన అప్పటికే ఒక ప్రణాళికను రూపొందించాడు. దేవుడు ఈ ప్రణాళికను యుగయుగాలుగా మానవునికి క్రమక్రమంగా వెల్లడించడం ప్రారంభించాడు. వృద్ధాప్యంలో తనకూ మరియు తన భార్యకూ సంతానం కలుగుతుందని దేవుని వాగ్దానాన్ని విశ్వసించిన అబ్రహాము అనే ఒక మనుష్యునికి ఇది మొదట వెల్లడింపబడడం ప్రారంభించింది. దేవుని

యొక్క వాగ్దానాన్ని విశ్వసించిన కారణంగా, దేవుడు అతనికి తన స్వంత నీతిని ప్రసాదించాడు. అబ్రాహాము తాను చేసిన కొన్ని మంచి క్రియల వలన, దాని కోసం మూల్యం చెల్లించడం చేత, లేదా దేవునికి ఏదైనా బలి అర్పించడం చేత దేవుడు అతనిని నీతిమంతునిగా చేయలేదు. అబ్రహాముకు దేవుడు చేసిన వాగ్దానాన్ని కేవలం విశ్వసించిన కారణంగా అతడు దేవుని చేత నీతిమంతునిగా చేయబడ్డాడు. దీనిని మనసులో ఉంచుకోండి, దీని గురించి మరల మాట్లాడుతాము.

## దేవుని మనుష్యులు

ఈ మనుష్యుడు అబ్రాహాము యూదు దేశమైన ఇశ్రాయేలుకు తండ్రి అయ్యాడు, వారిని దేవుడు తన స్వంత మనుష్యులుగా పేర్కొన్నాడు. యూదులు తన మనుష్యులుగా ఉండాలని దేవుడు ప్రణాళిక చేసాడు. మానవ జాతినంతటినీ పాపపు బంధకాల నుండి మరియు పాపపు శిక్ష నుండి రక్షించడానికి మరియు మనకు నిత్యజీవపు బహుమానాన్ని ఇవ్వడానికి దేవుడు తన ప్రణాళికను చివరికి వారి ద్వారా నెరవేర్చాడు.

## ధర్మశాస్త్రం

అయితే ఈ ప్రణాళిక నెరవేరడానికి ముందు, ఆరంభంలో

యూదులు తప్పుగా అర్థం చేసుకున్న మరొక కార్యాన్ని దేవుడు చేసాడు. ఆయన వారికి నిర్ణితమైన ఆజ్ఞలను ఇచ్చాడు, అవి రెండు ప్రధాన విషయాలను గ్రహించడంలో వారికి సహాయపడతాయి – మొదటిది దేవుడు అత్యంత పరిశుద్ధుడు, మరియు మనం అత్యంత పాపులం, మరియు రెండవది, ఎవరూ తమ స్వంత ప్రయత్నం చేత ఆ ఆజ్ఞల ప్రకారం జీవించలేరు.

ధర్మశాస్త్రం ఇవ్వబడిన దగ్గరనుండి, మనుష్యులు ఈ ఆజ్ఞల చేత జీవించడానికి ప్రయత్నిస్తూ ఉన్నారు. అయినప్పటికీ అది వ్యర్థమైపోయింది. అధ్వాన్నమైన విషయం, మనం వాటి చేత జీవించడానికి ఎంత ఎక్కువ ప్రయత్నించామో, మనం ఆవిధంగా చేయడంలో విఫలమయ్యాము, ఎందుకంటే అవి మానవుని తన స్వంత శక్తితో సాధించలేనంత ఎత్తులో ఉన్నాయి. "*ఏలయనగా ధర్మశాస్త్రసంబంధమైన క్రియల మూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు.*" **రోమా 3:20**

ఇది అప్పుడు ఒక ప్రశ్నకు దారి తీస్తుంది, "మనలో ఎవరూ ఈ ఆజ్ఞల ప్రకారం జీవించని యెడల, అవి మనకు ఎందుకు మొదటిస్థానంలో ఇవ్వబడ్డాయి?" ఈ ప్రశ్నకు జవాబు చివరికి దేవుని కుమారుడైన ప్రభువైన యేసుక్రీస్తులో దొరికింది. ఆయన ఈ ఆజ్ఞల ప్రకారం జీవించగల ఏకైక మానవుడు. ఇది మాత్రమే కాదు, తనను విశ్వసించే ప్రతి ఒక్కరికీ ఆయన ఈ నిత్యజీవమను వరమును కూడా అందిస్తున్నాడు. దేవుని విశ్వసించడం చేత అబ్రాహాము నీతిమంతునిగా చేయబడిన విధంగా, యేసును విశ్వసించే ప్రతిఒక్కరికీ దేవుని స్వంత నీతి ప్రసాదించబడుతుంది, మరియు వారు నిత్య జీవమును కూడా కలిగి ఉంటారు.

## యేసు దేవుని కుమారుడు

యేసు దేవుని కుమారునిగా ఈ లోకము లోనికి వచ్చాడు, మరియ అనే పేరుగల కన్యక స్త్రీకి అద్భుతంగా జన్మించాడు. యేసు యొక్క పుట్టుక గురించి గబ్రియేలు దేవదూత మరియతో ఏమి చెప్పాడో ఇక్కడ ఉంది.

*“పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును, సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును.”* **(లూకా 1:35)**

## గొప్ప బలి అర్పణ

యేసు ఒక యూదు కుటుంబంలో జన్మించాడు మరియు తండ్రి అయిన దేవుని సంతోష పరచే ఒక పరిపూర్ణమైన జీవితాన్ని జీవించాడు, ఆయన బాప్తిస్మమిచ్చు యోహాను చేత బాప్తిస్మము పొందినప్పుడు, ఆకాశం తెరువబడింది మరియు పరలోకము నుండి ఒక స్వరం వినబడింది, *“ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను.”* **మత్తయి 3:17.** మానవుడు జీవించాలని దేవుడు ఆశించిన జీవితాన్ని యేసు జీవించాడు అని మరియు ఆయన తన జీవితం యెడల ఆనందించాడు అని దేవుడు ఖచ్చితమైన పదాలలో చెప్పాడు. అందువలన ఆయన సమస్త లోకములోని పాపాలను తన మీదకు తీసుకోవడానికి పరిపూర్ణ వ్యక్తిగా ఉండగలిగాడు.

**దేవుని ప్రేమ, కృప, కరుణ మరియు న్యాయం**

షరతులు లేని దేవుని యొక్క ప్రేమను కనుపరచడానికి యేసు ఈ లోకానికి వచ్చాడు – ఆ ప్రేమ మనం ఎవరిమో లేదా మనం ఎలా జీవిస్తున్నాము అనే దాని మీద ఆధారపడి ఉండదు, అయితే ఆయన సృష్టియైన మనలను సంపూర్ణంగా ప్రేమిస్తున్న ఆయన మీద ఆధారపడి ఉంది. ఆయన దేవుని యొక్క కృపను కనుపరచడానికి వచ్చాడు. "*ఆ వాక్యము శరీరధారియై, కృపా సత్యసంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి.*" **యోహాను 1:14.** కృప అంటే '*అర్హత లేని వానికి చూపే దయ*' అని అర్థం. (మన పాపం కారణంగా) అర్హత లేని మనము దేవుని యొక్క ప్రేమనూ మరియు ఆశీర్వాదాలనూ పొందడం. ప్రభువైన యేసు దేవుని యొక్క కరుణను కనుపరచడానికి కూడా వచ్చాడు, (మన పాపం కారణంగా) మనకు అర్హమైన శిక్షను మనం పొందలేదని సూచిస్తుంది.

ప్రభువైన యేసు కూడా దేవుని న్యాయాన్ని కనుపరచాడు, అందులో లోకంలోని సమస్త పాపాలను తన మీదకు తీసుకొనిన యేసును శిక్షించడం చేత దేవుడు పాపాన్ని

శిక్షిస్తున్నాడు (మరియు దానిని క్షమించడం లేదు). అందువలన దేవుడు నీతిమంతుడుగా ఉన్నాడు మరియు నీతిమంతుడుగా తీర్చేవాడుగా కూడా (తన దృష్టిలో మనుష్యులను నీతిగానూ లేదా నీతిమంతులుగానూ చేసేవాడు) ఉన్నాడు. "*...పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమి వలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనువరచవలెనని క్రీస్తు యేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచునిమిత్తము, తాను నీతిమంతుడును యేసునందు విశ్వాసముగలవానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను.*" **(రోమా 3:25-26)**

లోకం అంతటి పాపాల కోసం తన ప్రాణాన్ని బలి చేయడం చేత ఆయన దీనిని చేసాడు. అంటే మన పాపాల యొక్క శిక్షను (ఇది మరణం) మనం భరించడానికి బదులు ప్రభువైన యేసు మన స్థానంలో మరణించాడు, తద్వారా మనం ఆ శిక్ష నుండి తప్పించుకొని అందుకు బదులుగా నిత్య జీవాన్ని పొందగలము. **యోహాను 3:16**లో యేసు చెప్పాడు, "*దేవుడు లోకమును ఎంతో*

*ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."*

యేసు రోమా సిలువ మీద క్రూరమైన మరణాన్ని పొందడమే కాదు, అయితే ఆయన మూడవ దినమున మృతులలో నుండి తిరిగి లేచాడు, తద్వారా మన తరపున ఆయన బలి అర్పణ దేవునికి అంగీకారయోగ్యమైనది అని రుజువు చేసాడు.

## దేవుని నీతి

యేసు సిలువ మీద మన స్థానమును తీసుకొనడం చేత, మరియు మృతులలోనుండి లేవడం చేత, ఆయన మన పాపము యొక్క శిక్షను భరించడమే కాకుండా, ఆయన మీద విశ్వాసం ఉంచినవారందరికీ దేవుని యొక్క నీతిని బహుమానంగా ఇచ్చాడు. "*ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతిబయలుపడుచున్నది. దానికి ధర్మశాస్త్రమును ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు. 22అది యేసుక్రీస్తునందలి విశ్వాసమూలమైనదై, నమ్ము వారందరికి కలుగు దేవుని నీతియైయున్నది.*" **(రోమా 3:21-22).**

దేవుని యొక్క దృష్టిలో ఏ మానవుడూ నీతిమంతుడిగా పరిగణించబడడు, ఎందుకంటే దేవుడు పరిశుద్ధుడు, మరియు మనము అందరం దేవుని యొక్క పరిశుద్ధతకు చాలా దూరంగా ఉన్నాము, అయితే సంపూర్ణంగా నీతిమంతుడైన యేసు దేవుని యొక్క స్వంత నీతిని మనకు బహుమానంగా ఇచ్చే అధికారం కలిగి ఉన్నాడు. నీతిమంతులుగా చేయబడడానికి దీనికి మన వంతుగా ఎటువంటి పని అవసరం లేదు – అబ్రాహాము దేవుని మీద విశ్వాసం ఉంచి మరియు దేవుని చేత నీతిమంతునిగా చేయబడిన విధముగానే, ఆయన మీద మన విశ్వాసం ఉంచడం మాత్రమే మనకు అవసరం.

### అది మనకు ఏమై ఉన్నది?

ఈ రోజు మీకు మరియు నాకు దీని అర్థం ఏమిటి? యేసు వారి స్థానంలో చనిపోయాడు అని, మృతులలో నుండి లేచాడు అని ఎవరైతే విశ్వసించారో, మరియు బాప్తిస్మము పొందారో, వారి పాపాలు క్షమించబడగలవు, వారు నిత్యమైన మరణాన్ని తప్పించుకోగలరు, దేవుని యొక్క నీతిని ఒక బహుమానంగా పొందగలరు, ఈ భూమి మీద ఒక సరిక్రొత్త జీవితాన్ని పొందగలరు, మరియు చివరికి పరలోకంలో దేవునితోనే నిత్య జీవం

పొందగలరు. అంటే మనం భౌతికంగా చనిపోము అని దీని అర్థం కాదు, అయితే మన ఆత్మలు ఇప్పుడు మరల చనిపోకుండా సజీవంగా ఉన్నాయి అని దీని అర్థం. మరియు ప్రభువైన యేసు తిరిగి రాకముందే ఈ శరీరం మరణించినా, ఆ తరువాత మనం నూతనమైన మరియు మహిమాన్వితమైన శరీరాన్ని పొందుతాము.

*"ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను, మన మందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్ప పాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును, అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము. క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసియున్నది. మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసియున్నది."*
**1 కొరింథీయులు 15:51-53**

**బాప్తిస్మము అంటే ఏమిటి?**
బాప్తిస్మము పదం '*బాప్టిజో*' అనే గ్రీకు పదం నుండి వచ్చింది, అంటే '*పూర్తిగా ముంచడం*' అని అర్థం.

యేసును విశ్వసించే వారు యేసు యొక్క మరణం, ఆయన సమాధిచేయబడడం మరియు పునరుత్థానాన్ని గుర్తించే మార్గమైన సమర్పణ యొక్క ఈ సాధారణ కార్యాన్ని చేయవలసిన అవసరం ఉంది. నీటిలో ముంచబడడం, మరియు దాని నుండి బయటకు లేవడం చేత, యేసు మన పక్షమున చనిపోయి, సమాధి చేయబడి, మరియు మృతులలో నుండి లేచాడు, అని మనము విశ్వసిస్తున్నాము అని మనము అంగీకరిస్తున్నాము, ఇప్పుడు మనం మన జీవితము యొక్క పాత విధానానికి చనిపోయాము, మరియు క్రీస్తులో నూతన జీవితం జీవించడానికి లేపబడ్డాము. యేసు ఇలా చెప్పాడు, "***నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధింపబడును.***" **మార్కు 16:16**. యేసును విశ్వసించే ప్రతి ఒక్కరూ రక్షించబడడానికి బాప్తిస్మము పొందాలని చాలా స్పష్టంగా ఉంది.

### ఒక బహుమతి

ఈ నిత్యజీవ వరమును పొందేందుకు మనం ఏమీ చేయనవసరం లేదు, అయితే కేవలం యేసును విశ్వసించి, బాప్తిస్మం పొందడమే.

ఆ కారణంగా ఇది బహుమానం మరియు వేతనం కాదు. (మనం నిజంగా సంపాదించిన ఏకైక విషయం మన పాపం కారణంగా మరణం మాత్రమే). "*పాపం యొక్క జీతం మరణం, అయితే దేవుని బహుమతి మన ప్రభువైన క్రీస్తుయేసులో నిత్యజీవం.*" **(రోమా6:23)**.

## వ్యక్తిగత సహాయకుడు

మనం నీతి మరియు నిత్యజీవం యొక్క వరములను పొందడమే కాకుండా, మనం ఈ క్రొత్త జీవితాన్ని దేవునికి సంతోషకరమైన విధంగా జీవించడానికి మరొక వరమును కూడా పొందుతాము. మన లోపల నివసించడానికి, ఈ నూతన జీవితంలో మనలను నడిపించడానికి దేవుడు తన పరిశుద్ధాత్మను అనుగ్రహిస్తాడు. దేవుడు పరిశుద్ధుడుగా ఉన్న విధముగా ఆయన మనలను కూడా పరిశుద్ధముగా చేస్తాడు. యేసు చెప్పాడు, "*అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును, ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియ జేయును.*" **యోహాను 16:13.**

ఇంతకుముందు మనము ఒక మంచి జీవితాన్ని జీవించడానికి కోరిక కలిగి ఉండవచ్చు, అయితే ఆ విధముగా చేయడానికి శక్తి లోపించి ఉండవచ్చు, అయితే ఇప్పుడు మనకు దేవుణ్ణి సంతోషపరచే నూతన జీవితాన్ని జీవించడానికి కోరికనూ మరియు సామర్థ్యమూ రెండూ కలిగి ఉంటాము. అపొస్తలుడైన పౌలు **ఫిలిప్పీయులకు 2:13**లో చెప్పాడు – *"ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే."* నిజానికి, యేసు మీద విశ్వాసం ఉంచిన మనకు దేవుడు వాగ్దానం చేసిన నిత్యజీవానికి పరిశుద్ధాత్మ ఒక ముద్రగానూ లేదా జవాబుదారీగానూ ఉన్నాడు.

మరలా పౌలు **ఎఫెసీయులకు 1:13-14**లో ఇలా చెప్పాడు, *"మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మ చేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు."* అంటే యేసు

తిరిగి వచ్చినప్పుడు మనకు నిత్యజీవం ఎదురుచూస్తుందనే నిశ్చయతను ఇస్తూ దేవుడు తన పరిశుద్ధాత్మను నిక్షేపముగా మన లోపల నివసించడానికి అనుగ్రహిస్తాడు అని అర్థం.

ఇప్పటి వరకు నీవు మరణము యొక్క భయంతో జీవించినా, మృతులలో నుండి లేచుట చేత మరణాన్ని జయించిన యేసు మీద విశ్వాసం ఉంచిన యెడల భయంతో కూడిన ఈ స్థితి మార్పు చెందుతుంది. మరియు ఆయన తిరిగి వచ్చినప్పుడు మనం కూడా మృతులలో నుండి లేస్తాము అని నిశ్చయతను ఇప్పుడు మనకు ఇస్తుంది. "*కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయముచేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను.*" **హెబ్రీయులు 2:13-14**.

ఆ కారణంగా మరణం విషయంలో మనం మరణానికి భయపడవలసిన అవసరం లేదు, ఎందుకంటే యేసు మృతులలో నుండి లేచిన విధముగా, ఆయన తిరిగి

వచ్చినప్పుడు మనం కూడా మృతులలో నుండి లేస్తామని మనకు తెలుసు, అది ఇప్పుడు త్వరలో వస్తుంది. తాను తిరిగి రాకముందే లోకంలో ఒక గొప్ప శ్రమ గురించి యేసు ముందే చెప్పాడు. ఈ శ్రమకు ముందు, దాని రాకకు సంబంధించి కొన్ని గుర్తులు ఉంటాయి. ఈ గుర్తులు వాస్తవానికి మన కళ్ళ ముందు ప్రతిరోజూ జరుగుతున్నాయి. యేసు **మత్తయి 24:7-8**లో చెప్పాడు – *"జనముమీదికి జనమును రాజ్యము మీదికి రాజ్యమును లేచును. అక్కడక్కడ కరవులును భూకంపములును కలుగును. ఇవన్నియు వేదనలకు ప్రారంభము."*

## దైవ సంబంధమ్మైన ఆహ్వానం

ఇది తన కుమారుడైన యేసు మీద విశ్వాసం ఉంచి, ఈ భూమి మీద సరిక్రొత్త జీవితాన్ని జీవించాలని దేవుడే మీకు ఇస్తున్న ఒక ఆహ్వానం, తద్వారా మీరు దేవుని యొక్క అద్భుతమైన ప్రతిరూపంగా లేదా గుణముగా రూపాంతరం చెందుతారు, మరియు తరువాత పరలోకంలో దేవునితో నిత్యము జీవించగలుగుతారు. యేసును అనుసరించాలనే ఈ నిర్ణయంలో మీరు ఎన్నడు చింతించరు.

వేచి ఉండటానికి ఏమీ లేదు. మీరు ఇప్పుడే ఈ ఆహ్వానాన్ని అంగీకరించవచ్చు. మీరు ఉన్న చోటే మీరు దేవునితో మాట్లాడవచ్చు మరియు ప్రస్తుతం మీకు కావలసిన భాషలో మాట్లాడవచ్చు మరియు ఆయన మీ మాట వింటాడు. ఆయన మీ పాపాలకు క్రయధనం చెల్లించాడని మీరు విశ్వసిస్తున్నారని ఆయనకు చెప్పండి మరియు మీ పాపాలను క్షమించమని ఆయనను అడగండి. మీరు ఏమి చేసినప్పటికీ, ఆయన మిమ్ములను పూర్తిగా క్షమించగలడు మరియు సిద్ధంగా ఉన్నాడు. అప్పుడు మీరు దేవుని స్వంత నీతిని బహుమతిగా పొందుతారు.

మీ జీవితంలోనికి రావాలని ఆయనను అడగండి మరియు మీలో నివసించడానికి ఆయన తన పరిశుద్ధాత్మను అనుగ్రహిస్తాడు. మీరు వెంటనే క్షమాపణనూ, నేరారోపణ మనసు తొలగించబడడమూ, వివరించలేని సమాధానమూ, లోకం ఎన్నడైనా ఇవ్వగలిగే సంతోషానికి భిన్నమైన సంతోషం, మరియు మీ జీవితం ఎప్పటికీ ఒకేలా ఉండదు. యోహాను 14:27లో యేసు ఇలా అన్నాడు – "*శాంతి మీ కనుగ్రహించి వెళ్లుచున్నాను. నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను లోకమిచ్చునట్టుగా నేను మీ*

కనుగ్రహించుటలేదు, మీ హృదయమును కలవర పడనియ్యకుడి, వెరవనియ్యకుడి..” యెషయా ప్రవక్త ద్వారా యెషయా గ్రంథంలో 1:18లో దేవుడే చెప్పాడు – “*యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు రండి మన వివాదము తీర్చుకొందము మీ పాపములు రక్తము వలె ఎఱ్ఱనివైనను అవి హిమము వలె తెల్లబడును కెంపు వలె ఎఱ్ఱనివైనను అవి గొఱ్ఱెబొచ్చువలె తెల్లని వగును.*”

ఇది మాత్రమే కాదు, మీరు దేవుని బిడ్డ అవుతారు – దానిని ఊహించుకోండి. విశ్వం యొక్క దేవుడు మీ తండ్రి అవుతాడు. దేవుడు మీకు ఉండగల తండ్రిగా ఏ భూసంబంధమైన తండ్రి దగ్గరికి రాడు.

“*తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.*” **యోహాను 1:12**

మీరు శాశ్వతమైన మరణం నుండి రక్షింపబడడం మరియు బదులుగా శాశ్వత జీవితాన్ని పొందడం కోసం యేసు చేసిన దాని గురించి మీరు చదివినవన్నీ మీరు విశ్వసించిన యెడల, మీరు ఈ పదాలను మార్గదర్శకంగా

ఉపయోగించి ప్రభువుకు ప్రార్థించవచ్చు. మీకు నచ్చిన విధంగా ప్రార్థించడానికి సంకోచించకండి, మరియు మీకు కావలసిన ఏ భాషలోనైనా ప్రార్థించండి మరియు దేవుడు మీ మాట వింటాడు.

*"దేవా, నా పాపాల కోసం నా స్థానంలో చనిపోవడానికి నీ కుమారుడైన యేసును నీవు ఈ లోకానికి పంపినట్లు నేను నమ్ముతున్నాను. ఆయన చనిపోయి, సమాధి చెయ్యబడి, మృతులలో నుండి సజీవుడిగా తిరిగి లేచి, పరలోకానికి మరల ఆరోహణుడు అయ్యాడని నేను విశ్వసించుచున్నాను. మనము తనతో నిత్యమూ ఉండునట్లు మనలను తీసుకొని పోవుటకు ఆయన తిరిగి అతడు రాబోతున్నాడు. నీకు వ్యతిరేకంగా చేసిన అన్ని పాపాలకు నన్ను క్షమించండి, నేను నీ క్షమాపణ అడుగుచున్నాను. మరియు పరిశుద్ధాత్మ శక్తితో నూతన జీవితాన్ని జీవించాలని కోరుకుంటున్నాను. నేను నా జీవితాన్ని సంపూర్తిగా సమర్పించుకొంటున్నాను. మరియు నా జీవితాంతం నీచేత నడిపించబడాలని కోరుకుంటున్నాను. నీ కుమారుడైన యేసుక్రీస్తు నామంలో నేను ఈ ప్రార్థనను చేస్తున్నాను. ఆమేన్.*

మీరు పైన పేర్కొన్న ప్రార్థనను (లేదా మీ స్వంత మాటలలో ప్రార్థించండి), మీరు ఇప్పుడు సరికొత్త వ్యక్తి. మీ పాత జీవితం గతించి పోయింది మరియు మీరు ఇప్పుడు దేవుని పరిశుద్ధాత్మ శక్తితో నూతన జీవితాన్ని గడపవచ్చు. అపొస్తలుడైన పౌలు 2 కొరింథీయులకు 5:17లో ఇలా అన్నాడు –*"కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను!"*

మీరు ఇప్పుడు నిత్యజీవానికి సంబంధించిన నిశ్చయతతో జీవించవచ్చు. మీలో నివసించే దేవుని పరిశుద్ధాత్మచే నడిపించబడవచ్చు. అపొస్తలుడైన పౌలు **గలతీయులకు 5:16–17**లో ఇలా చెప్పాడు – *"నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచు కొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. 17. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేమి చేయ నిశ్చయింతురో వాటిని చేయకుందురు."*

## సంఘంలో చేరండి మరియు బాప్తిస్మము పొందండి

మీరు చేయవలసిన మొదటి విషయం – మీకు సమీపంలో ఉన్న ఒక సంఘాన్ని కనుగొనడం. మరియు బాప్తిస్మము పొందడం. ప్రభువైన యేసు పరలోకానికి ఆరోహణుడు కావడానికి ముందు, ఆయన సంఘాన్ని ఆరంభించాడు. సంఘం అంటే ఒక భవనం కాదు, అయితే అది ప్రభువైన యేసు అనుచరుల కలయిక అని జ్ఞాపకం ఉంచుకొందాం. **మత్తయి 18:20**లో యేసు ఇలా అన్నాడు – "*ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను.*"

విశ్వాసులు ఒకచోట చేరినప్పుడు అనేక సంగతులు జరుగుతాయి - దేవుని గురించి ఎక్కువగా కనుగొంటాము,మంచి క్రైస్తవ సంబంధాలను వృద్ధి చేసుకుంటాము, ఒకరి నుండి మరొకరు ప్రోత్సాహాన్ని పొందుతాము, అవసరమైన విషయాలలో ఒకరికొకరు సహాయం చేసుకొంటాము. మనం దేవుని వాక్యాన్ని వింటూ ఉండగా మన విశ్వాసంలో బలపడతాము. మనం కలిసి ప్రభువు బల్లలో పాలుపంపులు పొందుతాము. మనం ఒకరి కోసం మరొకరు ప్రార్థిస్తాము, మనం ఒంటరితనాన్ని అధిగమిస్తాము. మరియు మరెన్నో

పొందుతాము. కాబట్టి వేచి ఉండకండి, అయితే వెంటనే మీకు సమీపంలో ఉన్న సంఘాన్ని కనుగొనండి, బాప్తిస్మము పొందండి, అప్పుడు మీరు యేసులోని ఇతర విశ్వాసులతో సహవాసం చేయడం ప్రారంభించవచ్చు. దేవుడు మీ జీవితంలో తీసుకువచ్చే పరివర్తనను మీరు చూస్తారు.

## మరణానికి భయపడాల్సిన అవసరం లేదు

కాబట్టి మీరు చూస్తారు, ఇప్పుడు మీకు ఈ శాశ్వత జీవితం యొక్క హామీ ఉంది, మరణానికి అస్సలు భయపడాల్సిన అవసరం లేదు - మీరు దేవుని స్వభావాన్ని పూర్తిగా ప్రతిబింబించేలా ఎదుగుతున్నప్పుడు మీరు ఇక్కడ భూమిపై అందమైన జీవితాన్ని గడపవచ్చు. మరియు ఈ జీవితం ముగిసినప్పుడు, మరియు ప్రభువైన యేసు తిరిగి వచ్చినప్పుడు, మీరు దేవుని సన్నిధిలో శాశ్వత జీవితాన్ని ఆనందించవచ్చు.

ప్రభువైన యేసుతోనూ మరియు ఆయన మనుష్యులతోనూ ఈ నూతన సంబంధాన్ని మీరు ప్రారంభించినప్పుడు ప్రభువు మిమ్మల్ని సమృద్ధిగా ఆశీర్వదిస్తాడు గాక!

జీవితం, మరణం మరియు మరణానంతర జీవితానికి సంబంధించిన ప్రశ్నలను మనం తరచుగా అడుగుతాము. ఈ చిన్న పుస్తకం ఈ ప్రశ్నలనూ మరియు మరికొన్నింటినీ పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పుస్తక పఠనం మీకు సరికొత్త జీవితాన్ని గడపడానికి, మరియు మీరూ మరియు మీ చుట్టుపక్కల ఉన్నవారూ నమ్మడానికి కష్టంగా ఉండే పరివర్తనను అనుభవించే అవకాశాన్ని అందిస్తుంది.

మీరు ఈ చిన్న పుస్తకం ద్వారా ప్రయోజనం పొందినట్లయితే, దయచేసి ఇతరులతో పంచుకోండి.

(ఈ చిన్నపుస్తకముకు కాపీరైట్ లేదు. దీనిని ఫోటోకాపీ చేయడానికి, ప్రింట్ చేయడానికి, అనువదించడానికి లేదా మీకు నచ్చిన విధంగా పంచుకోడానికి సంకోచించకండి).